# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 22 ఏప్రిల్, 2025 | పేజీలు : 08





## కదం తొక్కిన ముస్లింలు

వక్ఫ్ సవరణ-2025 చట్టం రద్దు చేయాలని భారీ ర్యాలీ
సంఘీభావం తెలిపిన అఖిలపక్షం

మెయిన్‌లో

# వర్షం బీభత్సంతో "రైతన్న కన్నీరు"



ఆకాల రాళ్ల వర్షంతో రైతుల కష్టాలు...

ధూల్మిట్ట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రం వద్ద 25రోజులు గడుస్తున్నా ధాన్యం కాంటలేదు

తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల వద్ద తీవ్ర జాప్యం.

పంటలు నీటిపాలు...

సొసైటీ, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్దకూడా తప్పని రైతుల తిప్పలు...

**ప్రజాపక్షం/మద్దూరు/ చేర్యాల :** రైతులకు ఆరుగాలం కష్టపడిన శ్రమకు తగిన ఫలితం లేదు. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట చేతికి దక్కుతందనే ధీమా నేడు అసలే లేదు. అయినా రైతన్న మాత్రం తాము నమ్ముకున్న భూమిని నమ్మి వ్యవసాయం చేస్తూ దేశానికి అన్నం పేడుతున్నాడు. ఓవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి, మద్యలో ఇలాంటి అకాల వర్షాలతో అన్న దాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి. వ్యవసాయం దండగ అనే అప వాదు నుండి పండుగ వాతావరనం నేలకో ల్పుతాం అన్న ప్రభుత్వ హామి నేడు ఎమైం దని రైతులు అడుగుతున్నారు. సోమవారం సాయింత్రం కురిసన వర్షానికి ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాలలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం మరియు ధాన్యం బస్తాలు తడిసి ముద్ద య్యాయి. కొనుగోలు కేంద్రంలలో కనీస వసతులు కల్పించక పోవడంతో నిర్వహు కుల నిర్లక్ష్యం ఇలా మరోసారి బయట పడింది. ధూల్మిట్ట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం తీసుక వచ్చి ఆరబోసి 25రోజులు గడు స్తున్నా ధాన్యం కాంటలేదని, కనీసవస తులు కల్పంచలేక పోయారని దింతో తాము (రైతులు) తీవ్రంగా నష్టపోతున్నా మని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమ వారం సాయింత్రం విపరీతమైన ఈదురగా లులతో కూడిన భారీ వడగండ్ల వర్షం రైతు లకు కన్నీళ్లను మిగిల్చింది. కోతకు ఉన్న వరి చాలా చోట్ల నేల వాలింది. మామిడి తోటల్లో కాయలు నేల రాలడంతో రైతన్నలు కన్నీరు పెడుతున్నారు. ఓ వైపు రైతులకు ఇబ్బం దులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు రైతుల సంక్షేమం కోసం పదేపదే ఆదేశాలు జారీ చేస్తుంటే... ఒక్కో ధాన్యం కేంద్రల వద్ద కేంద్రాల నిర్వహకులు అనేక సాకులతో తమ ధ్యాన్యంను కొనుగోలు చేయక పోవ డంతో ఇలా ఇబ్బందులకు గురౌతున్నామని ఆందోళన వ్యక్తం చెస్తున్నారు. మరో వైపు దలారి వ్యవస్తను రూపుమాపడానికే ప్రభుత్వ కొనుగోలు సేంటర్లను ఏర్పాటు చేసి ధాన్యంను కొనుగోలు చేస్తున్నారు అను కుంటే, వాటిని కిందిస్తాయి తూకాల్లో ఒక్క బస్తాకు ఐదు నుండి పది కిలోల వరకు



ఎక్కువ మొత్తంలో ధాన్యం దండుకుంటు న్నారని, ఐనా పోతేపోని అనుకుంటున్నా 15లోపు మ్యాచింగ్ వచ్చిన, మ్యాచింగ్ పేరుతో రైతులు ఐకేపి, సహకార సంఘం ధాన్యం కొనుగొలు కేంద్రాల మోసాలను మరోసారి రైతులు బయటపేట్టారు. ఇలాం టివి పునారావృతం కారాదని ఉన్నత స్థాయి అధికారులు, నాయకులు పలుమార్లు హెచ్చ రించినా... కిందిస్థాయిలో వారి శాఖ పనితీ రులో మార్పు రావడం లేదని అన్ని గ్రామాల రైతులు తమ గోడును వెళ్లబుచ్చు తున్నారు. తాము ఆరుగాళ్లం కష్టించి పండించిన ధ్యాన్యం పండించిన నేడు కొను గోళ్లు కేంద్రాల నిర్లక్ష్యంతో నీటిపాలు ఔతు న్నాయని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఏది ఎమైనా పండించిన రైతు గోస దండుకునే దళారులకు, మిల్లర్ల ఓనర్లకు ఏం తెలు స్తుంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మరోసారి

తరువాయి 2లో

# ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు వరం



* ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అనర్హులకు చోటులేదు
* జిల్లాలోని అన్ని గ్రామాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్లునిర్మించాలి
* రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఎండి గౌతమ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఇళ్లులేని నిరుపేదలకు పక్క ఇళ్లు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని.. ఈ పథకంలో అనర్హులకు చోటు లేదని...పారదర్శకంగా ఆర్హులైనవారికి లబ్దిదారులకు గుర్తించి పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఎండి విపి గౌతమ్ వెల్లడించారు. సోమవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల ప్రగతిపై అధికారులతో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండి విపి గౌతమ్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 5లక్షలతో ఇంటి నిర్మాణం ఏ విధంగా సాధ్యమవుతున్న సందేహాన్ని తీర్చి లబ్దిదారుల్లో నమ్మకాన్ని కల్గించేలా జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామంలో ఇందరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మణం కొరకు వచ్చిన దరఖాస్తుల్లో స్థలం ఉండి పూర్తిగా ఇళ్లు

తరువాయి 7లో

# భూసమస్యల పరిష్కారానికి భూ భారతి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**ప్రజాపక్షం/కొడకండ్ల:** భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం మండలాలలోని రైతు వేదికల్లో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవ గాహన సదస్సులను నిర్వహించారు.ఈ కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో పలు భూ సమస్యలు పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటివి ఈ భూభారతి చట్టం కింద ఎటు వంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చి తంగా పరిష్కారమవుతాయన్నారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ చట్టం అమ లుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్య లకు స్థానం ఉండదన్నారు. అంతకుముందు సదస్సుకు వచ్చిన రైతులు తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకు న్నారు.ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు.ఈ అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలె క్టర్ హనుమాన్ నాయక్, ఆర్డీవో వెంకన్న, ఎంపీడీవో రాములు, తహశిల్దార్‌లు నాగేశ్వ రాచారి, కోలా చంద్రమోహన్, సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాటు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులతో సమీక్ష



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ధాన్యం కొను గోలు నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాల్సిన వసతులు, తదితర అంశాలపై సమీక్షా సమా వేశాన్ని నిర్వ హించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్ని బ్యాగులు నిల్వ ఉండాలన్నారు. అకాల వర్షం పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాల న్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్యాడీ క్లీనర్ తో పాటు తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్ ఉండాలన్నారు. కొను గోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించే మిల్లులకు ట్యాగింగ్ చేయాలన్నారు. రైతులు సకాలంలో వరి కోతలు పూర్తి చేసుకునే విధంగా వ్యవసాయ అధికారులు తెలియజేయాలన్నారు. రైతులు వరి కోతల సమయంలో హార్వె స్టింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రం అయ్యేవిధంగా చూసుకునేలా, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ముందే ఈ ప్రక్రియ పూర్తి కావాల న్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాల న్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమా వేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధి కారి మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధి కారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ కార్పొ రేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి ర్యాంకర్‌కు ఘన సన్మానం




ప్రజాపక్షం/నెక్కొండ: ఐఐటీ మెయిన్స్ పరీక్షలలో ఆల్ ఇండియా 20వ ర్యాంక్ సాధించిన వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అలంకానిపేట రెడ్యా నాయక్ తండకు చెందిన ఆంగోత్ వేణు విద్యోదయ పాఠశాల పూర్వ విద్యార్థి ఐఐటి ర్యాంక్ సాధించడంతో విద్యోదయ పాఠశాల చైర్మన్ చల్ల నాగార్జున రెడ్డి ఆంగోత్ వేణును సన్మానించారు. పూర్వ వి ద్యార్థి ఆల్ ఇండియా లెవెల్ ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కళాశాల డైరెక్టర్ బందు వెంకట్, శోభన్‌లతో పాటు విద్యోదయ పాఠశాల అధ్యాపకులు శ్రీనివాస్, మల్లేశం, గోపి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టెవాడలో డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం



ప్రజాపక్షం/ఖిలావరంగల్: మట్టెవాడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా స్వశోధన్ ట్రస్టు హైదరాబాద్ వారిచే డొనేట్ చేసిన కంప్యూటర్ ల్యాబ్ ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, ఎంఈఓ గంపా అశోక్‌కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కన్నం అరుణ కంప్యూటర్ ల్యాబ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలో ఎఐ టెక్నాలజీ ట్రైనింగ్ ప్రో గ్రాంలో వరంగల్ ఎంఈఓ గంపా అశోక్‌కుమార్, పిల్లలకు ఏఐ ట్రైనింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సులోచన, ఏపీసీ చైర్మన్ లక్ష్మి , ఉపాధ్యాయ బృందం కృష్ణమూర్తి, అశోక్, పద్మజ, తులసి రాణి, హరిప్రసాద్, వంశీకృష్ణ, ఉమే ష్, నవీన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో చితికిన వ్యవసాయ రంగం

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



ప్రజాపక్షం/ నర్సంపేట : కాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం చితికి పోయిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రజతోత్సవ సభ ఏర్పాట్లపై నర్సంపేట పట్టణంలో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి క్రాస్ రోడ్ వద్ద జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సం పేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, రైతులు , యువకులు పెద్ద ఎత్తున తరలిం చడానికి అన్ని గ్రామాల్లో మండలాల్లో, పట్టణంలోని అన్ని వార్డులలో కూడా సన్నాక సమా వేశా లు పూర్తి దశకు వచ్చాయని, గ్రామ గ్రామలలో ఉత్సాహంగా నాయకత్వం కదులుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ పాలన, రేవంత్ రెడ్డి పాలన వచ్చిన తరువాత వ్యవసాయ రంగం చితికి పోయిందని, రైతులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు. రైతును అన్ని విధాలుగా ఆదుకున్న నాయకుడు కేసీఆర్ ని, వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ సమితి, మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గోగులోత్ రామస్వామి నాయక్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ , బిఆర్‌టియూజిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బాలు, మాజీ కౌన్సిలర్లు తదితరులపాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించండి




### సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : వరంగల్ నగరంలో స్థానిక ప్రజల సమస్యలైన మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, ఇండ్లు, ఇండ్ల స్థలాల లాంటి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి, అనంతరం కమిషనర్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1నుండి 20వ తేది వరకు వరంగల్ నగరంలో సిపిఎం స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ముఖ్యంగా నగర వ్యాప్తంగా మంచినీటి సమస్య, కొన్ని ఏరియా లలో నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే మంచినీటి సరఫరా జరుగుతుందని, కొన్ని ఏరియాలో పైపులైన్లు పాడైపోయి, లీక్ అయ్యి మంచినీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలో శివనగర్‌లో అండర్ డ్రైనేజీ నిర్మాణం గత మూడు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతుందని, అది త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రామన్నపేట, ఓఎస్ నగర్‌లలో, కాశిబుగ్గ, ఎంహెచ్ కాలనీలో ఇంటి నంబర్లు ఇవ్వాలన్నారు. రోడ్లు డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సింగా రపు బాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నలగంటి రత్నమాల,జిల్లా కమిటీ సభ్యులు ఎండి బషీర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, వల దాసు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదర్శ విశ్వబ్రాహ్మణ సంక్షేమ భవన ట్రస్ట్ లో విశ్వ బ్రాహ్మణ పరపతి సంఘం 8వ విస్తృత స్థాయి సమావేశం సిద్దోజు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది.అధ్యక్షోపన్యాసం అనంతరం సంవత్సర కాలానికి సంబందించిన కార్యదర్శి,కోశాధికారి నివేదిక ను సభ్యుల ముందు ప్రవేశ పెట్టగా చిన్న చిన్న సవరణలు, సూచనలతో ఎకగ్రీవంగా ఆమోది ంచారు. అనంతరం జరిగిన నూతన కమిటీ ఎన్నికకు ఎన్నికల అధికారులుగా సహకార సంఘ విశ్రాంత ఉద్యోగులు కలకోట నర్సింహచారి,బింగి లక్ష్మీ నారాయణలు వ్యవహారించారు.ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయగా నియమిత స్థానాల కన్న ఎక్కువ నామినేషండ్లు రావడంతో సభ్యుల ఆమోదంతో లక్కీ డీప్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా సిద్దోజు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారిగా డాక్టర్ పోడిచెట్టి విష్ణువర్ధన్,ఉపాధ్యక్షులుగా ఆకోజు సురేందర్ రావు,సంయుక్త కార్య దర్శిగా తాడూరి ప్రవీణ్,కార్యవర్గ సభ్యులుగా మట్టెవాడ బ్రహ్మాచారి,రాగి కరుణాకర్,సిద్దోజు సూర్య ప్రకాష్, శ్రీరామోజు గిరిబాబులను ఎన్నుకున్నారు. సభ్యుల సలహాలు,సూచనలు తీసుకుంటూ సంఘ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కమిటీ అభిప్రాయపడింది. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## పులి సత్యనారాయణకు సన్మానం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా (అడ్వకేట్ )పులి సత్యనారాయణ ముదిరాజ్ విజయం సాధించడం పట్ల వారిని మర్యాదపూర్వకంగా కలి సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మెపా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రవి ముదిరాజ్,నిప్పరి శంకర్ ముదిరాజ్.అనంతరం పులి సత్యనారాయణ తో ముదిరాజుల జీవన శైలి,స్థితిగతులపై చర్చించి ముదిరాజ్‌ల అభ్యున్నతికి నా వంతు సాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమీర్ పాల్గొన్నారు.

## రమేష్‌బాబుకు సన్మానం




ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :హనుమకొండ ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు బదిలీ పై వెళుతున్న సందర్భంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జడ్జ్ నిర్మలా గీతాంబ, హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్ జయాకర్, వరంగల్ ప్రెసిడెంట్ వలుస సుధీర్, జనరల్ సెక్రటరీ డి. రమాకాంత్, వైస్ ప్రెసిడెంట్ మైదం జయపాల్ , జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, స్పోర్ట్స్,కల్చరల్ సెక్రటరీ శివ ప్రసాద్, తదితర కార్యవర్గ సభ్యులు అండ్ సీనియర్, జూనియర్,మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన తక్కళ్లపల్లి వినీల్‌రావు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్: కాకతీయ యూనివర్సిటీ ఎస్డీఎల్‌సీ ఎదురుగా 53వ డివిజన్లో భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కీశే,ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు మేనల్లుడు తక్కళ్లపల్లి వినీల్ రావుతో పాటు వంద మంది యువకులు భారత రాష్ట్ర సమితి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్వయంగా మాజీ మంత్రి శ్రీనివాస్ రెడ్డి వినీల్ రావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలం గాణ ప్రజల మేలు కోరే పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని, నాడు నేడు భవిష్యత్‌లో ప్రజల హక్కుల కోసం కొట్లాడేది బిఆర్ఎస్ పార్టీ అన్నారు రానున్న రోజుల్లో బీఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# వర్షం బీభత్సంతో ‘‘కన్నీరు పెడుతున్న రైతన్న’’



(మొదటి పేజీ తరువాయి)

ఇలా కాకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

### తడిసిన ధాన్యం... వసతులులేని కొనుగోలు కేంద్రాలు

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్,**

చేర్యాల, ఉమ్మడి మద్దూరు మండలంలో సోమవారం సాయంత్రం జామున ఉరుములు మేరుపులతో కూడిన బారీ వడగండ్ల వర్షం రైతులను కష్టాల పాలు చేసింది. మండలాలలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీ, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్దనే తమధాన్యాన్ని విక్రయించాలని కుప్పలు పోసి రైతులు తిప్పలు పడుతున్నారని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆగ్రహం వ్యక్తం చెశారు. మ్యాచింగ్ పేరుతో కొనుగోలు కేంద్రాల వద తీర్వ జాప్యం చేస్తూ నేడు పంటను నీటిపాలు చేశారని, వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అందె అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే ఉంటే కోతకు ఉన్న పంటపై మరికొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వం తక్షనమే రైతుల నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని, కొనుగొలు కేంద్రాల వద్ద గల తడిచిన దాన్యంను కొనుగొలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ పదవి సగరులకే కేటాయించాలి

సగరులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి
తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
ఉప్పరి శేఖర్ సగర



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ పదవి సగరులకే కేటాయించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ పట్టణంలోని కేయూ ఎదురుగా ఉన్న ఎన్ఎస్ బంకెట్ హాలులో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగాయి. ఈ సమావేశాలు హన్మకొండ జిల్లా సగర సంఘం, హన్మకొండ సగర సంక్షేమ సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా ఈ సందర్భంగా సగర కులగురువైన భగీరథమహర్షి ఫొటో వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శేఖర్ సగర మాట్లాడుతూ సగరులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను రాజకీయంగా ఎదిగేందుకు వినియోగించుకోవాలని, వీలైనంత ఎక్కువగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సగరులు నివాసం ఉన్న ప్రతీ చోట రిజర్వేషన్‌ను బట్టి తప్పనిసరిగా ఎక్కువ సంఖ్యలో బరిలో నిలపాలని చెప్పారు.

### సగరులకు అన్ని విధాలుగా అండగా ఉంటా : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

సగరులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికలల్లో సగరులకు సీట్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పశ్చిమ నియో జక వర్గం పరిధిలో అత్యధికంగా నిధులు కేటాయి స్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సగర సంఘం నాయకు లు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి భద్రకాళీ అమ్మవారి చిత్రపటం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగ ర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, మహిళా విభాగం రాష్ట్ర అధక్షురాలు గాండ్ల స్రవంతి సగర, జిల్లా అధ్యక్షుడు నలుబాల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి కుర్మిండ్ల కుమారస్వామి సగర, కోశాధి కారి మంగునూరి రఘు సగర, కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఇటీవల మరణించిన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సంస్కృతం అధ్యాపకులు రవీందర్ కుటుంబానికి తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ తరుపున సోమవారం హన్మకొండ హంటర్ రోడ్డు లోని ప్రకాష్ రెడ్డి పేట ఫేస్ టు లో వారి నివాసానికి తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు అధ్యాపకుల సహకారంతో తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీందర్ భార్య,పిల్లలకు 25 వెయ్యిల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ మాట్లాడారు. మృతుడు రవీ ందర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబాలను ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆదుకో వాలని, వారి పిల్లలకు అయ్యే ఖర్చును ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అందించాలని లెక్చరర్స్ అసోసియేషన్ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.సతీష్ కుమార్, జేఎస్ డబ్ల్యు టీవీ, సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు చిలువేరు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల యుగంధర్, చిర్రా వెంకట్, ఆర్ తిరుపతి,అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొడకండ వ్యక్తి దారుణ హత్య

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల మండలంలోని రేగులతండాలో గుగులోతు శ్రీను (55) అనే వ్యక్తి సోమవారం దారుణహత్యకు గుర య్యారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల మృతుడు శ్రీనుకు నిందితుడు గుగులోతు జైత్రంకు ఎద్దులను ఇంటి వెనకాల కట్టేసిన విషయంలో గొడవ జరిగిందని దీన్ని మనసులో పెట్టుకుని గుగులోతు జైత్రాం ఆదివారం రాత్రి తన ఇంటి ముందు నిద్రిస్తున్న శ్రీనుని పదునైన ఆయుదంతో చాతిపై, ఇతర చోట్ల దాడిచేశాడన్నారు. దీంతో శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి : సిపిఐ(ఎం)

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటి సమావేశం వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా రామయ్య హాజరై మాట్లాడుతూ మేడే ఒకటవ తేదీన కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్మికులు, కర్షకులు, పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బోయిన రాజు, సుధాకర్, షబానా, యాకయ్య, అజయ్, రాములు, రేణుక, పెదరాములు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని లకావత్ తండాకు చెందిన లక్ష్మ ణ్ నాయక్ కూతురి వివాహ వేడుకకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరైన నూతన వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా బీఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు రాంసింగ్ నాయక్, అర్జున్, నవీన్, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభ పనుల పరిశీలన

పాల్గొన్న మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్రావు



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజితోత్సవ సభా పనులను మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పను లను విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయకర్ రావు మాట్లాడుతూ లక్షలాది మంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు 15 నెలలు గడిచిన నెరవేర్చకపోవడంతో ప్రజలు అభివృద్ధి పై నిరాశ నిస్పృహతో ఉన్నారు అని చెప్పారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చరని రాష్ట్ర ప్రజలు పూర్తిగా నమ్ముతూన్నారు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఎవరికి వీలైనంతగా వారు ట్రాక్టర్లలో, వ్యాన్లలో, బస్సులలో, వారికి వారు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్నారన్నారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, యేల్తూరి స్వామి, తంగేడ నగేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, వినయ్ గౌడ్, జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదార్, గోడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య, సాతూరి చంద్రమౌళి, వేముల సమ్మయ్య, అంబాల రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ ఇంటర్నేషనల్, జిల్లా అధ్యక్షులుగా ప్యాట రాజు



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన ప్యాట రాజు ను, వరం గల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి, శనివారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షునిగా నియమించారు. ఉపాధ్యక్షులుగా, మేకల పరమేశ్వర్, దండేపు, రఘు, ఎడ్ల సందీప్, ప్రధాన కార్యదర్శిగా, చాగ అరుణ్, కోశాధికారిగా, చింత నరేష్, అధికార ప్రతినిధిగా, బంగాళా కుమార్, సోషల్ మీడియా ఇంచార్జిగా, దామర, సందీప్ ను, ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, స్వేరోస్ రాష్ట్ర కన్వీనర్, చాతల్లా సదానందం, రాష్ట్ర సీనియర్ నాయకులు, తాళ్లపల్లి వెంకట్ స్వామి, మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్, వారి యొక్క గొప్ప ఆలోచనతో, అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో, ఈ యొక్క స్వేరోస్ ఇంటర్నేషనల్, కార్యక్రమాన్ని, ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, సర్వోస్ ఇంటర్నేషనల్, కార్యక్రమం గురించి, నీ జ్ఞాన సమాజమే నిర్మాణంగా, తీర్చిదిద్దాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసే అభివృద్ధికి తోడ్పాలానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సీనియర్, ఇసురం శ్రీనివాస్, ఎడ్ల రాజు, స్వేరోస్ సూపర్డెంట్, యూనియన్ జన గాం జిల్లా అధ్యక్షులు విజయకుమార్, గబ్బెట నరేష్ పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహం పనులను ప్రారంభించాలి

కలెక్టర్ పింకేష్ కుమార్, వినతి పత్రాన్ని అందజేసిన, గ్రామ అభివృద్ధి కమిటీ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలో, తెలంగాణ మోడల్ స్కూల్లో, కాలేజీలో, బాలికల వసతి గృహం,సగం పని నిర్మాణంలో అసంతృప్తిగా ఉందని, వారు అన్నారు. ఆదివారం, జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, లింగాల ఘ ణపురం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కలెక్టర్ పింకేష్ కుమార్ కు వినోద్ పాత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, 2014 సంవత్సరంలో హాస్టల్ మంజూరు కాగా, మోడల్ స్కూల్లో, కాలేజీ, ఉండడంతో, వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థిని విద్యార్థులు, నిలకాడగా ఉండి హాస్టల్, వసతులు, ఉండి లేకున్నా ఇబ్బందులకు, గురవుతున్నారని వారు అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో హాస్టల్ నిర్మాణం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని వారు అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి, హాస్టల్ నిర్మాణం పని పూర్తి చేపియగలరని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో, విడిసి కమిటీ అధ్యక్షులు బోయిని రమేష్, ప్రధాన కార్యదర్శి, కేల్లపు లక్ష్మీనారాయణ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, చెన్నూరి మల్లేశం, రాగల్లఉపేందర్, వంగ మురళి, బి.శ్రీనివాస్, ఏదునూరి వీరన్న, శ్రీహరి రమేష్,ఆర్.శ్రీహరి పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** 7వ తరగతి చదువుతున్న బాలికకు మాయ మాటలు చెప్పి శారీరకంగా లోబర్చుకున్న హాస్టల్ వాచ్ మెన్ కు 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ హనుమకొండ అదనపు జిల్లా జడ్జి అపర్ణ దేవి సోమవారం తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ లోని వడ్డేపల్లి చర్చి సమీపంలోని ఎస్ డీఆశ్రమ పాఠశాలలో తల్లిని కోల్పోయినా బాధిత బాలిక చదువుకునే పాఠశాలలో వాచ్‌మెన్‌గా వుండే ఘన పురం మండలం రవినగర్‌కు చెందిన ఆకుల సాంబ(34) రవినగర్ గ్రామముఘనపూర్ మండలం బాలిక తో పరిచయం పెంచుకున్నాడు, ప్రేమిస్తున్నానని నమ్మించాడు, బాలికను వేములవాడ తీసుకు వెళ్లి అక్కడి సత్రం లో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. చివరికి జరిగిన మోసం గ్రహించి సదరు బాలిక సీతంపేటలోని తన మామకు విషయం తెలుపగా హసన్ పర్తి పోలీస్ స్టేషన్‌లో నిందితునిపై ఫిర్యాదు చేశా. అప్పటి కాజీపేట ఎసిపిరవీంద్రకుమార్ పొక్సో చట్టంకింద కేసు నమోదు చేసి సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షుల్ని విచారించిన న్యాయమూర్తి అపర్ణ దేవి నేరం రుజువయ్యిందని భావించి నిందితుడు ఆకుల సాంబకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 20 వేల జరిమానా విధించారు. తల్లిని కోల్పోయి నిందితుని చేతిలో అఘాయిత్యానికి గురైన బాలిక భవిష్యత్తు కోసం నాలుగు లక్షల ఆర్థిక సహాయాన్ని బాలి కకు ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించారు.

## అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

సిడిపిఒ రమాదేవి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి అన్నారు. సోమవారం మం డలంలోని గోపాల్‌నగర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మనోహర, జిల్లా కో ఆర్డినేటర్ రాజశేఖర్, బ్లాక్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్ సృజన, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, భాగ్యలక్ష్మి, కవిత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు సభకు తరలి రావాలి



మాజీ ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ ఎస్ రజతోత్సవ సభలకు ప్రతి గ్రామం నుండి 100 మందికి తగ్గకుండా తరలిరావాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం భూపా లపల్లి మండలం మోరంచపల్లి, శ్యామ్ నగర్, ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లా డుతూ ప్రతి గ్రామం నుండి 100 మందికి తక్కువ కాకుండా సభకు హాజరుకావాలని కోరుతూ ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మాయమాటలకు నమ్మి ఓటు వేశారని, సంవత్సరం నర కాలం గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ సమావే శంలో మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డొమెస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** షాపులు, హోటళ్లల్లో డోమెస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తప్పవని సివిల్ సప్లయి జిల్లా అధికారి ఫైసల్ హుస్సేన్ అన్నారు. సోమవారం పస్రా, గోవింద రావుపేట మండలంలో ఉన్న వివిధ హోటళ్లు, గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపులు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, కిరాణా షాప్‌లలో అక్రమంగా నిలువ చేసి వాడుతున్న వారిపై సివిల్ సప్లయి జిల్లా అధికారి ఫైసల్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దారు పౌర సరఫరా ములుగు, ఏటూరునాగారం సం యుక్తంగా తనిఖీ చేసి 48 డోమెస్టిక్ సిలిండర్ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ 2000 ప్రకారం స్వాధీనం చేసుకున్నారు. షాప్ యజ మానులపై కేసు నమోదు చేశారు. తదుపరి డొ మెస్టిక్ సిలిండర్ వాడుతున్న హోటల్, చికెన్ సెం టర్ యజమానులకు డొమెస్టిక్ సిలిండర్ వాడ ద్దని కమర్షియల్ సిలిండర్ వాడాలన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

సిడిపిఓ రాధిక



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** పౌష్టికాహారంతో సంపూ ర్ణ ఆరోగ్యం అని సిడిపిఓ రాధిక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో పోషన్ పక్షత్సవాల్లో భాగంగా పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక, ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైద్యాధికారిణి సుస్మిత,ఎంపిఓ ప్రసాద్ మాట్లాడుతూ రక్తహీనత నివారణ పై అవగాహన కల్పిస్తూ గర్భిణీలు మూడవ నెల నుండి తొమ్మిదవ నెల వరకు పౌష్టికాహారంతో పాటు ఐరన్ ,క్యాల్షియం మాత్ర లను తప్పకుండా తీసుకోవాలన్నారు. దీంతో తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. 13 గ్రాముల హిమోగ్లోబిన్ ఉండేలా చూసుకోవాలని అన్నారు.ప్రతీ కాన్పుకు మధ్య మూడు సంవత్సరాల వ్యవధి ఉండేలా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారంలో భాగంగా చిరు ధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవిందర్,సూపర్వైజర్ నాగ రాణి, రమాదేవి,శివరాణి,భాగ్యలక్ష్మి ,వీణ,పోషణ అభి యాన్,కోఆర్డినేటర్ స్వప్న,ఎన్‌జిఓ సమ్మయ్య,అంగ న్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం

**వేగవంతంగా పుష్కర ఏర్పాట్లు పూర్తి చేయాలి**
**కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మక పుష్క రాలు కావ డంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ వంటి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్ప టికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టా లని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేష్, దేవస్థానం డిఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య..

ప్రైవేట్ వద్దు..ప్రభుత్వ బడే ముద్దు




**ప్రజాపక్షం/చిట్యాల:** జూకల్ ప్రైమరీ, హై స్కూల్ పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు సునీత, గిరి గాని కృష్ణ ఆధ్వర్యంలో ప్రొఫసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా సోమవారం మండలంలోని జూకల్ ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో బడిబాట ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని వివిధ ముఖ్య కూడళ్ల వద్ద మానవహారం నిర్వహించి సంస్కృతిక కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వ బడుల యొక్క ప్రాముఖ్యతను, కోలాట ఆటపాటల తో,కరపత్రాల ద్వారా గ్రామస్తులకు అవగా హన చేశారు. హై స్కూల్ ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు గిరిగాని కృష్ణ, సునీత లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠ శాలల లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుం దని ప్రైవేట్ పాఠశాలలో పైసలతో, మానసిక ఒత్తిళ్లతో విద్యార్థులు కొందరు ఇబ్బంది పడుతూ ఉంటున్నారని గ్రామస్తుల ను ఉద్దేశించి వారు తెలిపారు. ప్రభుత్వ బడు లలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ప్రైవేట్ బడి కంటే ప్రభుత్వ బడే మిన్న అని ప్రభుత్వ బడికి పిల్లలను పంపాలని ప్రైవేటు ప్రభుత్వ బడే ముద్దు అంటూ గ్రామ స్తులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకొప్పుల కావ్య, సూర నరేందర్, పుట్టపాక మహేందర్, పోలోజు సంతోష్, జంబుల తిరు పతి, దొంతి రాంరెడ్డి, తోట బిక్షపతి, జంబుల సురేందర్, కొమ్ము రవి, ఉపాధ్యాయులు రాధికా రాణి, మమత, ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప, రూప శ్రీ, మహ మ్మద్ రఫీ, రవీందర్, శ్రీనివాస్, యోగానంద చారి, అనిల్ కుమార్, శ్రీనివాస్, కావ్య, మౌనిక, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు సంపూర్ణ భోజనం తీసుకోవాలి: సిడిపిఒ సత్యవతి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గర్భిణీ స్త్రీలు సంపూర్ణ భో జనం తీసుకోవాలని సిడి పిఒ సత్యవతి అన్నారు. సోమవారం పోషణ పక్ష ంలో భాగంగా మండ లం లోని అంగన్వాడి కేంద్రా లలో పోషణ పక్షం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రంలో ఎంఈవో కళావతి, సూపర్ వైజర్ శ్రీదేవి, పాఠశాల హెచ్ఎం మాధవి, ఏఎన్ఎం సక టీం, అంగన్వాడి టీచర్స్ నర్మద, హైమావతి, లలిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్షరా భ్యాసం అన్నప్రాసన చేయడం జరిగింది.

## ప్రైవేట్ పాఠశాల వద్దు...ప్రభుత్వ పాఠశాల ముద్దు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రైవేట్ పాఠశాల వద్దు...ప్రభుత్వ పాఠశాల ముద్దు అని, మన ఊరు మన బడి మనందరి బాధ్యత అని పెద్దమడూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం దండెబోయిన అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న వసతుల గురించి, అత్యాధునిక డిజిటల్ బోధన గురించి తల్లిదండ్రులకు అవగా హన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల లకు పంపించాలని మన ఊరు మన బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బెహరా రవికాంత్, శివప్రసాద్, శ్రీనివాసులు, ప్రవీణ్, ఆంజనేయులు, పాండ్యా, శ్రీనివాస్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణా భత్యంతో విద్యార్థులకు మేలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రవాణా భత్యంతో విద్యార్థులకు మేలు జరుగుతుందని పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు మెతుకు పురుశోత్తంరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని సూ రారం గ్రామంలో జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పురుశోత్తం రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రవాణా భత్యం ఎంతో ఉపయోగ పడుతుం దని అన్నారు.పాద్యాయుల సూచనలతో విద్యార్థులకు సైకిళ్లు కొనుగోలు చేసి పంపిణీ చేసామని అన్నారు.విద్యార్థులకు ప్రభు త్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జరు పుల రవిందర్,వెంకటేశ్వర్లు, పల్నాటి సతీష్,గంగిశెట్టి వెకటే శ్వర్లు,కవిత,కార్తిక్,మనోహర దేవి,మేరీ బాయి,సునీల్, చంద్ర మౌళి, నగేష్,గోపీ కృష్ణకవిత,రామన్న,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ దాతకు సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల:** అంబే ద్కర్ ఆశయాలను బాల్యం నుండి స్ఫూర్తిగా తీసుకొని చిన్ననాటి నుండి ఎన్నో కష్టాల మధ్యలో చదువుకునీ ఒక డిడబ్ల్యుఓ అధికారిగా ఎంతో మందికి సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న కొట్టే చిన్నయ్య రిటైర్మెంట్ అవ్వడంతో అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిని విద్యార్థులు అందరూ తీసుకొని వారు కూడా భావితరాలకు అంబేద్కర్ స్ఫూర్తిని సాటలనే లక్ష్యంతో వెలుగు గురుకుల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విద్యార్థులకు మంచి శుభ సూచకమని భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయనను కొనియా డారు. అనంతరం రిటైర్డ్ డి డబ్బులు ఓ అధికారి కొట్టే చిన్నయ్యను శాల్వాతో ఎమ్మెల్యే జిఎస్ఆర్ సన్మానించి అభినందించారు.

# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి

వెలుగు బాలికల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ

స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/చిట్యాల:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సమాజంలో పేరు ప్రఖ్యాతులు పొందాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చిట్యాల మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ వెలుగు బాలికల గురుకుల పాఠశాలలో రిటైర్డ్ డిడబ్ల్యు ఓ అధికారి కొట్టే చిన్నయ్య రాజ్యాంగ రచయిత అంబేద్కర్ ఐడియాలజీ విద్యార్థుల పట్ల ఆలోచన విధానము లో మంచి మార్పులు వచ్చే విధంగా విద్యాలయంలో అంబేద్కర్ ను చూసిన ప్రతి విద్యార్థి నేను కూడా భవిష్యత్తులో రాష్ట్ర, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతు లు పొందాలనే ఆలోచన రావాలని ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్ర హాన్ని, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్ష పతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహా న్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లా డుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ అంబేద్కర్ ఆశయాలను, ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని బాధ్య తగా ఆలోచనతో ముందుకు తీసుకుపోవాలని దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రిటైర్డ్ డిడబ్ల్యు ఓ అధికారి చిన్నయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి లను ఎమ్మెల్యే శాల్వాతో సన్మానించి అభినం దించారు. తనవంతుగా పాఠశాలకు అన్ని రకాల సౌల తులను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీజ, ఏఎంసి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంగి రవి, కమిటీ సభ్యులు కన్నూరి రమేష్, కొలుగూరి సదా నందం, సుంకరపల్లి దేవేందర్, చిలువేరి సుమన్, ఉపా ధ్యాయ బృందం, అంబేద్కర్ విగ్రహా అవిష్కరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొంరు,టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, దబ్బెట అనిల్, అంబేద్కర్ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు జెన్న యుగేందర్, పుల్ల మల్లయ్య, పుల్ల ప్రతాప్, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**ప్రజాపక్ష/ తొర్రూరు :** మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెలికట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దేశగాని బిక్షపతి, కె.కొండల్‌రెడ్డి, ఎండి.యూసుఫ్, దీకొండ విష్ణు వర్ధన్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, మాజీ ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, మాజీ వార్డు సభ్యులు బందు వెంకన్న, నాయకులు మాలోతు యాకూబ్, దీకొండ సుధాకర్, జాటోతు రాంలాల్, వడ్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 27వ తేదిన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవ్వ వంశీధర్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మ ణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ వసంతంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం బహిరంగ సభకు ఆతిథ్యం ఇవ్వడం సంతోషకరమని, ఈ బహిరంగ సభ తెలంగాణ దశ దిశను మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కొహెడ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, మాజీ సర్పంచ్లు తోట ఆంజనేయులు, లోనే మల్లేశం,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాద అశోక్, తిరుపతిరెడ్డి, పిల్లి సంపత్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# భజన సామాగ్రి వితరణ

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలానికి చెందిన భజన కళాకారులకు హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీగురుపీఠం ఛైర్మన్ జిన్నారం శివకుమార్‌గౌడ్ తన సొంత ఖర్చులతో భజన సామాగ్రి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవ కార్యక్రమాలు చేయడమే తన లక్ష్యమన్నారు. వచ్చే గురువారం వరకు శ్రీగురుపీఠం విగ్రహప్రతిష్ఠకు సంబంధించిన విగ్రహాలు జైపూర్ నుంచి రావడం జరుగుతుందని, గురువారం రోజు ఆ విగ్రహాలను శివ్వంపేట, గూడురు గ్రామాలలో ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహాలు పొందాలన్నారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యం భిక్షపతి, తదితరులు ఉన్నారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు :** క్రీడలతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కీ.శే.అనుమాండ్ల మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడైన అనుమాండ్ల తిరుపతిరెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులందరూ క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ క్రీడలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలు ప్రారంభించినట్లు తెలిపారు. ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేశ్ అధ్యక్షతన ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుపతిరెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిని రఘునాథపల్లి, ద్వితీయ బహుమతి మేడారం, తృతీయ బహుమతి కొత్తగూడ, నాల్గోవ బహుమతి తాడ్వాయి క్రీడాకారులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, సూరం ఉపేందర్‌రెడ్డి, కొండం జనార్ధన్, ఎంఇఒ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మి నారాయణ, వాలీబాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిరెడ్డి, శ్రీధర్, ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు శంకర్, సురేశ్, రామచంద్రం, నవీన్, సతీశ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆత్మ’ కమిటీ రైతాంగానికి సేవలు అందించాలి



## ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్

**ప్రజాపక్షం/మరిపెడ:** ఆత్మకమిటి రైతాంగానికి మరిన్ని సేవలు అందించాలని, చురకైన పాత్ర పోషిస్తూ రైతులను అవగాహన పర్చి ఆధునిక వ్యవసాయ పద్దతులు పాటించేలా రైతులను తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ పిలుపునిచ్చారు. మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో మరిపెడ డివిజన్ వ్యవసాయాధికారి విజయ్‌చందర్ ఆధ్వర్యంలో ఆత్మ కమిటి చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, 23మంది డైరెక్టర్స్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర రాంచంద్రునాయక్ ముఖ్య అతిధిగా హాజరై మాటాడుతూ నిబద్దత, నిజాయితీ, క్రమశిక్షణ గత నాయకులకు మాత్రమే పదవులు వస్తాయాని, ఆ కోవలోనే రెండు దఫాలుగా నాకోసం, నాతోపాటు కష్టించిన సిపిఐ నాయకుడికి ఈ పదవి ఇవ్వడం జరిగిందని, పార్టీనాయకత్వానికి కూడా కష్టపడ్డ వారికి తపపనిసరిగా పలితం ఉంటుందని ఆయనఅన్నారు.ఆత్మకమిటి సుదాకర్ రెడ్డి నాయకత్వంలో అన్ని మండలాల్లో సమావేశాలు ఏర్పాటుచేసిన రైతులకు మరిన్ని సాంకేతిక విషయాలను చేరవేయాలని, ఆకమిటికి సార్థకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి,కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, తాజ్ పాషా, అభినవ్‌రెడ్డి, అప్జల్, అల్వాల్, ఉపేందర్, కాలం రవీందర్‌రెడ్డి, డిఏఓ మురళి, వ్యవసాయ అధికారులు, ఏఏఓలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ‘ఆత్మ’కమిటీ పని చేయాలి

## ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆత్మ కమిటీలు రైతుల సంక్షేమం కోసం పని చేయాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని మండలాలు, పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు కలిపి పది మండలాలకు ఆత్మ కమిటీ చైర్మన్‌గా సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డితో పాటు 24మంది డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మ కమిటీ ద్వారా రైతులకు అత్యంత ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్దతులను అమలు చేయించడంలో ఈ కమిటీ విజయం సాధించాలని అన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపర్చి రైతులకు అండగా ఈ కమిటీ ఉండాలన్న ఉద్దేశ్యంతో సుధాకర్‌రెడ్డిని నియమించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మహబూబాబాద్ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మ ణ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గూడెల్లి ఎల్లయ్య, తొర్రూరు మండల సిపిఐ సహాయ కార్యదర్శి పి.కిరణ్‌లు పాల్గొని సుధాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# హరిదాస్‌పూర్ గ్రామంలో పర్యటించిన ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం /కొండాపూర్:** మండల పరిధిలోని హరిదాస్ పూర్‌లో ఇక్రిషాట్ శాస్త్రవేత్తలు ,సౌదీ అరేబియా రైతులు పర్యటించి జొన్న, వరి ,పంటల సాగు వివరాలను ఎంత పెట్టుబడితో ఎంత దిగుబడి వస్తుంది అనే విషయాలను హరిదాస్ పూర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, వెంకటలక్ష్మి , ఏ.ఓ కొండాపూర్ ఏ .ఓ గణేష్, ఏఈఓలు మాజీ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్, కిరణ్ సింగ్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదం

## కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మనుచౌదరి ఫిర్యాదు దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులకు సత్వరం న్యాయం అందించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల పలువురు అర్జీదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబధిత, హౌజింగ్, ఆసరా పింఛన్లు, ఇతర అర్జీలు 44 స్వీకరించారు. అర్జీదారులకు న్యాయం చేసి తిరిగి అర్జీ పెట్టుకోకుండ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఒ నాగరాజమ్మ, డిఆర్డిఓ జైదేవ్, ఎఒ అబ్దుల్ రహామాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో భారీ వర్షం

* తడిసి ముద్దయిన ధాన్యం
* ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతల ఆందోళన



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి/ మద్దూరు :** సిద్దిపేట జిల్లా దూల్‌మిట్ట మండల కేంద్రంతో పాటు జాలపల్లి, తోర్నాల గ్రామాల్లో ఈదురు గాలుతో భారీ వర్షం కురవటంతో ధాన్య విక్రయ కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యం కుప్పల నుండి వర్షపు నీటిని ఎత్తివేస్తూ అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాం మూలంగా పలు గ్రామాల్లో ఇళ్లు సైతం ధ్వంసమైనాయని, చెట్లు విరిగి రోడ్లపై పడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చేతికొచ్చిన పంటలతో పాటు, మామిడికాయలు నెలరాలాయి. ధాన్యం కేంద్రంలో ధాన్య తడసి ముద్దయింది. సత్వరమే స్పంచించిన మండల తహశీల్దార్ క్షేత్ర స్థాయి పర్యటనకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. బాధిత రైతాంగాన్ని న్యాయం చేసేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. బాధితులకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. మాజీ సర్పంచ్‌లు వరలక్ష్మి సాగర్, దీపిక వేణుగోపాల్ రెడ్డి బాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్‌ను కోరారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/కొహెడ:** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఏఎమ్‌సీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం తంగళ్లపల్లి ఐకెపిఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ ప్రారంభం అయి 15 రోజులు గడిచిన ఇప్పటి వరకు ఒక లారీ బస్తాలు కూడా రవాణా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.ఐకేపీ నిర్వాహకులు ప్రతి సంవత్సరం గ్రామ సభలో ఐకేపీ లెక్కలు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి నర్సయ్య, రైతులు పరివేద కొమురయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, మహ్మద్ అబ్దుల్ రఫీ, సీఎ రేఖ, జాగిరి స్వరూప, యాదగిరి మౌటం బాలెందర్, బాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిపల్లిలో ఇద్దరి మధ్య ఘర్షణ

**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం అంకిరెడ్డిపల్లిలో ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడి కొట్టుకోవడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం జరిగింది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.అంకిరెడ్డిపల్లి తాటి వనంలో అంజయ్య అనే వ్యక్తిని శ్రీను గౌడ్ కల్లుకుండతో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది శ్రీకాంత్, నవీన్ చేరుకొని తీవ్ర గాయాలతో గురైన అంజయ్యకు ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

# రోగులపట్ల ప్రేమతో వైద్యం చేయాలి

## తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్



**ప్రజాపక్షం/కొల్చారం:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా ప్రేమతో వైద్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు. మెదక్ జిల్లాలోని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించినారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ సబ్ సెంటర్ అంసాన్ పల్లి సందర్శించి, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీరి తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, నర్సాపూర్ డివిజన్ వైద్యాధికారి డాక్టర్ సృజన, కొల్చారం మెడికల్ ఆఫీసర్ రమేష్, మదన్మోహన్ ఎంపిహెచ్ఇఒ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విమర్శలు మాని అభివృద్ధి చేసి చూపండి

## కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ నాయకుల సవాల్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ నాయకులు విమర్శలు మానుకొని మండలాన్ని అభివృద్ధి చేసి చూపండని బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. సోమవారం శివ్వంపేటలో మాజీ జెడ్పిటిసి పబ్బమహేశ్‌గుప్తాతో కలసి బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ విలేకరులతో మాట్లాడారు. శివ్వంపేటలో బిఆర్ఎస్ హాయంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం కాంగ్రెస్ నాయకులకు తగదన్నారు. బిఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధికి చర్చకు మేము సిద్ధమని, గత 18 నెలల కాంగ్రెస్‌హాయంలో జరిగిన అభివృద్ధికి మీరు సిద్ధమా? అని ప్రతిసవాల్ సివిరారు. బిఆర్ఎస్ నాయకుల జోలికి, కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. మాజీ జెడ్పిటిసి పబ్బమహేశ్‌గుప్తా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తుంటాడని, అతనిపై వ్యక్తి గత దూషణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మహేశ్‌గుప్తా కంటే ఎక్కువ సేవ కార్యక్రమాలు చేసి ప్రజల ఆదరణ పొందాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు పెట్టిన కేసులు వెంటనే కొట్టివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మవెంకటేశ్, గ్రామకమిటి అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య, రామాగౌడ్, కొండల్, పోచాగౌడ్, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ప్రత్యేక అధికారి



**ప్రజాపక్షం/కొండపాక:**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అంచెలవారిగా లబ్ధిదారులకు డబ్బులు పడతాయని ఇందిరమ్మ ఇండ్ల సంస్థ ప్రత్యేక అధికారి గౌతమ్ అన్నారు.కుకునూరుపల్లి మేదినిపూర్ గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ గారిమా అగర్వాల్‌తో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ బిల్లుల కోసం ఎవరిని ఆశ్రయించవద్దని నిర్మాణం జరిగిన తర్వాత అంచలవారిగా నేరుగా లబ్ధిదారులకు అందుతాయని పేర్కొన్నాడు.పిల్లర్లు వేయడం వలన ఎక్కువ ఖర్చు అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల స్కీం ప్రకారం బేస్మెంట్ లెవెల్ లక్ష రూపాయలు వచ్చిన తర్వాత గోడలు లేచిన తర్వాత 1,25,000 రూపాయలు స్లాబు పడ్డ తర్వాత లక్ష 75వేల రూపాయలు, ప్లాస్టరింగ్‌కు లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్‌లో పడతాయని వివరించారు.నాలుగు విడుతలుగా ఇస్తారని లబ్ధిదారులకు వివరించారు.గ్రామానికి మొత్తం 75 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 11 ఇండ్లు లబ్ధిదారులు కట్టుకోవడం మొదలుపెట్టారు.అందులో మూడు బేస్మెంట్ లెవెల్ మిగతావి పిల్లర్స్ వేయడం జరిగింది కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎంపిడిఒరాంప్రసాద్, కొండపాక ఎంపిడిఒవెంకటేశ్వర్లు, తహసీల్దార్ సుజాత, కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విరుపాక శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం కొండపాక మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు.మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా బట్టు పరుశురాములు, డైరెక్టర్లుగా శివలింగ కృష్ణమూర్తి, రెడ్డమైన రవీందర్, నాగపురి సుజాత, అంబటి రాజు, చుక్క యాదయ్య, తాళ్లపల్లి అంజయ్య, కొమ్ము మల్లికార్జున్, శిలసాగరం శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్‌లతో పాలు మరో నలుగురు ఎక్స్ ఆఫీసియో మెంబర్లతో పలకవర్గాన్ని ఏర్పాటు చేయడంతో చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు సోమవారం అధికారికంగా రిజిస్టర్లో సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు.మార్కెట్ కమిటీ కార్యదర్శి పరమేశ్వర్ వారికి బాధ్యతలు అప్పగించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు.కొత్త పాలకవర్గం ఏర్పాటు సందర్భంగా పాలకవర్గానికి అభినందనలు తెలిపి, పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని సూచించారు. గత ప్రభుత్వం మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని పది సంవత్సరాల పాటు నియమించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు వాసరి లింగారావు, బూర్గుల సురేందర్ రావు, వెంకట్‌రెడ్డి, రెడ్డమైన రవీందర్, శ్రీకాంత్‌రెడ్డి, ఉపేందర్, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ జరగాలి



**ప్రజాపక్షం/కొల్చారం:**రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ వెంటవెంటనే జరగాలని ధాన్యం సేకరణకు సంబంధించిన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొల్చారం, అప్పాజీపల్లి, పోతంశెట్టిపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన వెంటనే రైస్ మిల్ అలాట్మెంట్ చేసి ధాన్యానికి సరియైన రవాణా సౌకర్యం కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా బోనస్ ఇవ్వాలని అలాగే ధాన్యం తూకం వేసిన 72 గంటలలో రైతు ఖాతాలు డబ్బులు జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, పిఎసిఎస్ డైరెక్టర్ అశోక్ గౌడ్, సీఈవో కృష్ణ, వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, మండల యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు, నాయకులు ఇంద్రసేనారెడ్డి, ముత్యం సంతోష్ కుమార్, కరెంటు రాజా గౌడ్, గోదావరి, వినోద్ నాయక్, రమేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వీర శైవలింగ బలిజ సమాజం అధ్యక్షుడిగా గౌరీశంకర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా వీరశైవ లింగ బలిజ సమాజం నూతన అధ్యక్షునిగా ఉప్పెన గౌరి శంకర్, ఉపాధ్యక్షునిగా పత్తి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పెన శశిదర్, సంయుక్తకార్యదర్శి లుక్క శ్రీనివాస్, కోశాధికారిగా ఉప్పెన రాజశేఖర్‌లు ఎన్నికైనారు. కార్యవర్గ సభ్యులుగా అనుముల భద్రయ్య, నరుకుల భూషణం, బాణాల బాల్‌లింగం, నవీన్, బద్రీ, మన్యం బద్రీ, ఆకుల రాజులు ఎన్నికైనారు. జిల్లా అధ్యక్షులు భద్రప్ప. పట్టణ గౌరవ అధ్యక్షుడు శివప్ప, గౌరవ సలహదారుడు గందే శివకుమార్, అనుముల మల్లేశం, లుక్క శ్రీశైలం సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు గౌరిశంకర్ మాట్లాడుతూ వీరశైవలింగ బలిజ సమాజం అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తనను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొమురవెల్లి మండల వీరశైవలింగ బలిజ సమాజ అధ్యక్షులు శ్రీనివాస్, శరభయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా జీవన్‌రెడ్డి

## భాధితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాడుతా..

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సిద్దిపేట జిల్లా ప్రధాన కోర్టుకు మొట్ట మొదటి రెగ్యులర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాష్ట్ర ప్రభుత్వం తనకు అవకాశం కల్పించిందని అడ్వకేట్ జీవన్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాడుతానన్నారు. తనవంతుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. నిందితులకు శిక్ష పడేందుకు తనవంతూ పూర్తి ప్రయత్నం చేస్తానన్నారు. బాధితులకు ఏలాంటి సహాయ సహకారం అవసరం ఉన్న వాటిని తీరుస్తానన్నారు. సిద్దిపేట జిల్లా కోర్టులో ఇప్పటికే చాల పెండింగ్ కేసులు ఉన్నాయని వాటిపై దృష్టి సారించి కేసులు పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. జిల్లా కోర్టు నిర్వహించే ప్రతి సమీక్షలో పాల్గొని కేసులు పరిష్కరిస్తానన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల ఎంతో మంది కుటుంబాలకు దూరమవుతున్నారన్నారు. నేరాలకు పాల్పడిన వారందరికి శిక్ష పడేలా చేసి, ఇలాంటి నేరాలు పునరావృతం కాకుండ చూస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకానికి సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీదర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్, సిఎం సలహదారుడు వేం నరేందర్‌రెడ్డి, పిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో అడ్వకేట్ పత్రి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు కలిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్టానికి ప్రధాన శత్రువు కాంగ్రెస్సే

## * మాజీ సిఎం కెసిఆర్

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో జలాలలో అలుగెల్లిన గోదారి, కాళేశ్వరం ప్రాజెక్టులు కాంగ్రెస్ పాలనలో తెచ్చిన కరువుతో చెరువులు,కుంటలు అడుగంటి ఎడారిగా మారడం పట్ల బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ సిఎం కె. చంద్రశేఖర్‌రావు ఆవేదన వ్యక్తం జేశారు. తలాపున పారుతుంది గోదారినీ చేను చెలుక ఎడారి , అని నాటి ఉమ్మడి రాష్ట్రంలో కవి సదాశివుడు రాసిన పాటను తిరిగి గుర్తుచేసుకునే పరిస్థితులు రాష్ట్రంలో తలేత్తడం శోచనీయమన్నారు. ఎండిన గోదారి తల్లి కన్నీటి గోసను.. కాళేశ్వరం నీళ్లందక పంటలు ఎండిన రైతన్న గుండె కోతను.. సభ్య సమాజానికి తెలిపేందుకు రామగుండం మాజీ ఎంఎల్‌ఎ కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రామగుండం నుండి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫాంహౌస్ వరకు 200 మంది రైతులు, పార్టీ నేతలు 180కిలోమీటర్లు పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగి శనివారంతో ముగిసింది. ఈ ముగింపు సభ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆధ్యక్షతన ఎర్రవల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ పోయిన ఏడాది ఈదే రోజు నిండకుండల్లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు నేడు ఎందుకు ఎండిపోతున్నాయో, ఇందుకు ఎవరు కారణమనే విషయాన్ని సభ్య సమాజానికి తెలియ జేసేందుకు చందర్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం అభినందనీయమని పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రశంసించారు. తెలంగాణను కొట్లాడి తెచుకున్నాం, ఎంతో కష్టపడి నిలబెట్టుకున్నాం కాని ప్రజలు ఎమనుకున్నారో గాని ఏందో కొత్త ప్రభుత్వాన్ని తెచుకున్నారు. దాని ఫలితం లోకం చూస్తుందన్నారు. ఇన్నాళ్లు లేని నీటి గొస ఈప్పుడెందుకు వచ్చిందని నీలదీశారు. తెలంగాణకు నీల్లు ఇవ్వాలన్న పాలనా ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే తెలంగాణకు సాగునీరు , తాగు నీరు సమస్య వచ్చిందన్నారు. పల్లెల నుండి పట్టణానికి బతకడానికి వచ్చిన పేదలకు నాటి మన ప్రభుత్వం అండగా నిలించిందని, ఇప్పుడున్న ప్రభుత్వం వాళ్ల ఇండ్లను కూల్చివేస్తున్నదని నిప్పు చేసిగారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ప్రశాతంగా బతికినాము, కాని ఇప్పుడు మాత్రం మల్లీ పాదయాఊతలు, ధర్నాలు, కొట్లాటలు మొదలైనట్లు పేర్కొన్నారు. ఇప్పటికైన తెలంగాణ సామాజం తెలివిగా ఆలోచన చేయాలన్నారు. పాదయాత్రలు కాదు మన మనస్సుతో యాత్రలు చేయాలి, బుద్ధితొ న చేయాలని అధికాపార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు ప్రధాన వత్రువు కాంగ్రెసు అని కెసిఆర్ పునరుద్ఘాటించారు.మన దగ్గర ఎంపిల బలం ఉంటే, కేంద్రం మీద ఒత్తిడి చేసి రాష్ట్రాన్ని బాగు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికైన ఈ దిశగాతెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి,పుట్ట మధు,వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## త్వరలో మాదిగ కళానాయకుల కమిటీ

**మన తెలంగాణ/వెల్దుర్తి:** మెదక్ జిల్లాలో మాదిగ కళానాయకుల నూతన కమిటీని త్వరలో ఎన్ను కోవడం జరుగుతుంది అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై ఏండ్ల సుదీర్ఘ దండోర ఉద్యమకల ఎస్సీ వర్గీక రణ నేరవేరిన సందర్భంగా త్వరలోనే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని నిర్వ హించే అవకాశాలు ఉన్నందున మెదక్ జిల్లాలో మాదిగ కళానాయకుల కమిటి ఎన్నిక నిర్వహిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కావున మెదక్ జిల్లాలో ఉండబడిన మాదిగ కళా నాయకులు జాతి కోసం, మంద కృష్ణ మాదిగ పిలుపును విజయ వంతం చేయడం కోసం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం. త్వరలో కళానాయకుల శిక్షణ తరగతులు, నూతన కమిటీ ఎన్నిక తేదిని తెలి యజేస్తాం ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మెదక్ జిల్లా మనో హరాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ల సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధి విధానాలకు విసిగిపోయి. బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. కల్వకుంట్ల చంద్రశే ఖర రావు పాలనలో ప్రజలందరికీ ప్రభుత్వ పథ కాలు లభించాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పక్షపాతం చూపిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు ర్యకల శేఖర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, అనంత రెడ్డి, వెంకట్ యాదవ్, మంగియా నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 63 దరఖాస్తులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** కలెక్టరేట్‌లో సోమవారం నాడు కొనసాగిన ప్రజావాణి కార్య క్రమానికి 63 దరఖాస్తులను సమర్పించారు. జి ల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారు లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక స ంస్థలు) చంద్రశేఖర్ సూచించారు. రెవెన్యూ శా ఖ 35, పౌరసరఫరాల శాఖ,02, సర్వే ల్యాండ్ 04, పంచాయతీ అండ్ పీటి విభాగం 03, పం చాయతీరాజ్,02, డి.ఆర్.డిఓ 04 మున్సిపల్ 03, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 03, వ్యవసాయ శాఖ 04, పశుసంవర్ధక శాఖ 03, వచ్చాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశే ఖర్, మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉం డాలని , సంబంధిత అధికారులను ఆదేశించా రు. అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృ ష్టి పెట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్ఓ పద్మజ రాణి, ఏవో అంటోని సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతితో అధికారుల వికేంద్రీకరణ

### కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** భూభారతి చట్టం పారదర్శకమైనదని , భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభతరమని, భూ భారతితో అధికారుల వికేంద్రికరణ ,జియో మ్యాప్ జియో కోడ్‌తో పక్కగా హద్దుల నిర్ధయం ఉంటుందని, రైతులకు భూమి గుండె కాయవంటిందని , భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. నిర్ణీత గడు వులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కాం అవు తుందని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరి పూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ చట్టంలోని అంశా లపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సోమ వారం మొగుడం పల్లి మండలంలోని ప్రైవేట్ ఫంక్ష న్‌లో భూ భారతి చట్టం అవగాహన సదస్సులో అద నపు కలెక్టర్ మాధురి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి ఆర్.ఓ. ఆర్ చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. సమస్యల పరిష్కారం కాకుంటే కలెక్టర్ లేదా సిసిఎల్ కు అప్పీల్ చేసుకోవచ్చని ,ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునలల్ కూడ అందుబాటులో ఉంటుందని సూచించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేం దుకు జిల్లా అధనపు కలెక్టర్ మాధురి, మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చ డానికి అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో ఆర్డీఓ రామిరెడ్డి, స్థానిక అధికారులు రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం*నియోజకవర్గ అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు*సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత



**ప్రజాపక్షం/గజ్వేల్:** పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 కోట్లు మంజూరీ చేయగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తు న్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికి ఇంది రమ్మ ఇండ్లు మంజూరి చేసి మొదటి విడతగా రూ.లక్ష చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుందగా, త్వరలోనే రేషన్ కార్డులు అందించను న్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తుండగా, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహా లకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రూ.2 లక్షల పంట రుణమాఫీ, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సాహసోపేత నిర్ణ యాలతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, నేతలు పూడెం శ్రీనివాస్ రెడ్డి, సత్యం, కన్నా యాదవ్, పొద్దుటూరి వేణు, గుండు లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, మల్యాల భద్రయ్య, యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు వరం

(మొదటి పేజీ తరువాయి)

కట్టుకునే స్థోమత లేని నిరుపేదలను మాత్రమే గుర్తిం చాలన్నారు.ఇ ఆర్థిక సహకారం కోరుకునేవారికి మహి ళా సమాఖ్య ద్వారా రుణం ఇప్పించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో పూర్తయి న ఇంటి నిర్మాణ పనులను పంచాయతీ సెక్రెటరీ పోర్ట ల్‌లో నమోదు చేయాల్సిన అవసరం ఇప్పుడు లేదని, లబ్ధిదారుడే తన స్మార్ట్ ఫోన్‌లో ఇందిరమ్మ ఇండ్లు అనే ఆప్‌ను డౌన్ లోడ్ చేసుకుని దానిలో ఎప్పటికప్పుడు ఫో టోలను అప్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తె లిపారు. వాటి ఆధారంగా బిల్లుల ఆలస్యం ఉండదని స్పష్టం చేశారు. అప్‌లోడ్ చేసిన పోటోలను ఎంపి డిఓలు, ఎఈలు, సూపర్‌చెక్ చేయాలన్నారు. లబ్దిదారు ల ఎంపిక పూర్తి పారదర్శకంగా, స్థానికంగా నివాసం ఉ ండు ఇళ్లు కట్టుకునే స్థోమతలేనివారిని ఎంపిక చేయా లన్నారు. ఇందిరమ్మ కమిటీలు గుర్తించిన వారిలో సై తం అధికారులు మరోసారి పరిశీలించి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ , లబ్దిదారుల్లో 5 లక్షల్లో ఇళ్లు కట్టు కోవ టంలో ఎదుర్కొనే సమస్యలను తెలుసుకొని అవసరమైన వారికి సహాయ,సహకారాలు అందించాలన్నారు. స్థలం ఉండి మరోచోట నివాసం ఉండేవారు అర్హుడు కాదని ఏ ఒక్క లబ్ధిదారునికి కూడ ఇందిరమ్మ ఇండ్ల పథకం అం దకుండ చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అసంపూర్తిగా చివరి స్థాయిలో ఉన్న రెండు పడకల గదుల నిర్మాణ పనులపై మాట్లాడుతూ వాటిని పూర్తి చేయటానికి కాంట్రాక్టర్లు, యజమానుల ముందుకు వచ్చినట్లయితే వారితో ప్రభుత్వం నిర్ణయించిన మేరకు నిర్మాణ పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. నిర్మాణ పనులు పూర్తయితే దానిని బట్టి బిల్లులు విడుతల వారిగా చెల్లింపులు త్వరగా చేయనున్నట్లు తెలిపారు.

*** ఇళ్ల లబ్దిదారులను త్వరగా ఎంపిక చేయాలి:కలెక్టర్**

ఇందిరమ్మ లబ్దిదారులను దరఖాస్తులు పరిశీలించి అర్హులైన లబ్దిదారులను అధికారులు ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. ఇండ్ల నిర్మాణం ప్రగతిని క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ త్వరగా పూర్తి చేసేలా ప్రోత్సహించా లన్నారు. లబ్దిదారుల ఎంపికలో అనర్హులకు చోటివ్వద్దని సూచించారు. మహిళ సంఘాల్లో సభ్యులుగా నమోదు చేయింఇ ఆర్థికంగా వెనుకబడిన వారికి మహిళ సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. ఇంటి నిర్మాణం ప్రభుత్వం నిర్ణయించిన మాత్రమే ఉండేలా చూడాలని, పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అనంతరం గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ కుకునూర్‌పల్లి మండలం మెదినిపూర్, సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్, కోహెడ మండలం పోరెడ్డిపల్లి గ్రామాల్లో క్షేత్ర స్థా యిలో పర్యటించి, ప్రస్తుతం లబ్దిదారులు ఉంటున్న ఇ ండ్లను పరిశీలించారు.కార్యక్రమంలో అద నపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డిఆర్‌డిఒ జైదేవ్, ఆర్‌డిఒలు , ము న్సిపల్ కమిషనర్లు , ఎంపిడిఒలు, పంచాయి తీరా జ్‌డి ఈశ్రీనివాస్‌రెడ్డి,ఇతరశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### తహసీల్దార్ దత్తారెడ్డి

**ప్రజాపక్షం/రేగోడు :** మండల పరిదిలోని సోమవారం రేగోడు చౌద రప్పల్లి కొత్వల్ పల్లి గ్రామల్లో రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రైకోడ్ పిసిసి మెంబర్ మున్నూర్ కిషన్ మాజీ ఎంపిపీ దిగంబర రావ్ అన్నారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ ధత్తారెడ్డి ప్రారంభించారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూడా లని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అ ధికారి జావిద్ ఎంపీడీవో సీతారావమ్మ ఏపిఎం సంగీత ఎస్సై పోచయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దిగంబరావు రాజేందర్ పాటిల్ మాజీ ఎంపీటీసీ పోరం అధ్యక్షుడు నాగిరెడి ఐకెపి సిసిలు రాములు కిష్టయ్య మంజుల అనుసూయ తదితరులు పాల్గొన్నారు.....

## కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### బిఆర్ఎస్ నేత మర్కంటి కనకయ్య ముదిరాజ్

**ప్రజాపక్షం/గజ్వేల్:** కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలు మానుకో వాలని బిఆర్ఎస్ సీనియర్ నేత మర్కంటి కనకయ్య ముదిరాజ్ విమ ర్శించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో గతంలోనే సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, మళ్లీ సోమవారం భూమి పూజ చేయడంలో అంతర్యమేమిటని నిలదీశారు. గత మున్సిపల్ పాలకవర్గం మూడవ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త ఆధ్వర్యంలో శంకు స్థాపన చేసినట్లు గుర్తు చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ వరలక్ష్మి ఆధ్వ ర్యంలో పనులు సైతం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రోటోకాల్ పాటించకుండానే శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ వంతు కాగా, దమ్ముంటే గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరి చేసిన రూ.170 కోట్లు తిరిగి సాధించాలని డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కొత్త కొత్త నాటకాలకు కాంగ్రెస్ నేతలు తెర లేపుతుండగా, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వివరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో పిఎసిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని సోమవారం పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీని యర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర తోపాటు ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావేరి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ కావేరి భగవాన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి గౌడ్, నాయకులు మద్దూరి నాగరాజుగౌడ్, రంగాచారి, సంతోష్, నరేన్ రెడ్డి, బిట్టు యాదవ్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** పదవ తరగతి ఇంటర్ విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన, ఫెయిల్ అయిన ధైర్యంగా ముందుకు సాగాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్య క్షులు బ్రహ్మం సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీవి తంలో గెలుపు, ఓటమి సహజమని మనం ధైర్యంతో ఉండడం అలవ ర్చుకోవాలని, జ్ఞానాన్ని ఒర్పును పెంచుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పదవ తరగతి ఇంటర్ ఫెయిల్ అయిన వాళ్ళు ఎంతో మంది దృఢ సంకల్పంతో చదువులో రాణించి ఐఏఎస్, ఐపీఎస్ తో పాటు ఉన్నత ఉద్యోగాలు సాధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయ న్నారు. పడి లేచిన కెరటాన్ని ఆదర్శంగా తీసుకుని మళ్లీ ప్రయత్నిం చడం నేర్చుకోవాలని కోరారు. విద్యార్థులు బాధపడకుండా పనికిరాని ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ఉండాలని, ఇంకా బాగా చదివి మళ్లీ పరీక్షలు రాసి విజయం సాధించాలని కోరారు.



## హరిదాస్‌పూర్‌లో ఇక్రిశాట్ శాస్త్రవేత్తల పర్యటన

**ప్రజాపక్షం/కొండాపూర్ :** మండల పరిధిలోని హరిదాస్‌పూర్‌లో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, సౌదీ అరేబియా రైతులు పర్యటించి జొన్న, వరి, పంటల సాగు వివరాలను ఎంత పెట్టుబడితో ఎంత దిగుబడి వస్తుంది అనే విషయాలను హరిదాస్‌పూర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, వెంకటలక్ష్మి, ఎఒ కొండాపూర్ ఎఒ గణేష్, ఎఇఒలు మాజీ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్, కిరణ్ సింగ్, రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పభాకర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డిలో సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పూలమాలతో, శాలువతో చింతా ప్రభాకర్‌ను సన్మానించారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ శ్రీహరి, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింహులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను శత వసంతాల పాటు మీరు నిండు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వరాలతో జరుపు కోవాలని మనసార కోరుకుంటున్నామన్నారు.

# భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ భూభారతి చట్టంతో న్యాయం

### కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/టేక్మాల్ :** భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం, జిల్లాలోని మండలాల్లోని రైతు వేదికల్లో భూ భారతి ఆర్ఒఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆర్డీఓ రమాదేవి, తహసీల్దార్ తులసీరామ్, ఎంపిడిఒ విఠల్, సంబంధిత, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూభారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూభారతి చట్టం కింద ఎటువంటి భూసమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు. భూకబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం దిశగా ఈ భూభారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని, అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ 4 (4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్‌లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యూటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూభారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు.

ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ఈ సదస్సులో సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించండి

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు గ్రామస్థుల వినతి



**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కు సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కలిసి గంగారం గ్రామ యువకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన శుభ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరు ఎమ్మెల్యేను గ్రామంలోని ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు కృషిచేయాలని ప్రధానంగా ప్రజలు తాగునీటి సమస్యను తగ్గించడానికి నూతన బోరు వేయించాలని కోరారు. అంతే కాకుండా గ్రామంలో ఇండ్ల మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, గతంలో కొందరికి కరెంట్ షాక్ కూడ తగలిందని విన్నవించారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరొక ప్రాంతానికి మార్చాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్థులకు తెలిపారు.

# పేటలో అంబలి కేంద్రం ప్రారంభం

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం /సదాశివ పేట :** సదాశివపేట పట్టణంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీలమల్లన్న వారి తండ్రి చీల బస్వరాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం నాడు ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చీలమల్లన్న మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి తమ తండ్రి జాపకార్థం స్థానిక గాంధీచౌక్ వద్ద అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సదాశివపేట పట్టణ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పట్టణంలో వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి తన వంతు సహకారం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోడగామ, శ్రీశైలం, ఈశ్వర్, మల్లయ్యస్వామి, చందు, నాగు ప్రవీణ్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల శివ, ఉల్లిగడ్డ శాంతి కుమార్, వాదోని రాజు శ్రీనివాస్, గంధిగా రాజు, కోడూరి అంజయ్య, సాతాని శ్రీశైలం, శ్రీధర్‌రెడ్డి, డప్పు నరిసింహులు, నాసీర్, జబ్బర్, నాగుల విజయ్, భారతి, శివ తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా లబ్ధిదారుల ఎన్నిక

### కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. రాయికోడ్ గ్రామం (మండలం) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా కేటాయించాలని, నిజమైన లబ్ధిదారుల ఎన్నిక జరగాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ, ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉండి వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు, వితంతువులకు, పేదవారికి నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎ.జగదీష్, ఎంపిడిఒ షరీఫ్ ఆర్డీఓ, రామ్‌రెడ్డి, హౌసింగ్ డిఇ ఇందిరమ్మ, ఇండ్ల కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### తహసీల్దార్ బి.అశోక్

**ప్రజాపక్షం /కొండాపూర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని హరిదాస్‌పూర్ గ్రామంలోని ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సమావేశానికి తహసీల్దార్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మ్యాపింగ్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినవారికి 4 విడతలుగా రూ.5లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణాలలో సమస్యలు తలెత్తితే అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శాంతిప్రియ, ఇందిరమ్మ, కమిటీసభ్యులు జి.నర్సింలు,అంజనేయులు పాల్గొన్నారు.

## బడిబాట వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

### మండల విద్యాధికారి ఎన్. శంకర్

**ప్రజాపక్షం/సదాశివపేట:** సోమవారం నాడు ప్రాథమిక పాఠశాల గ్రామములో బడిబాట వాల్‌పోస్టర్‌ను, కరపత్రంను మండల విద్యాధికారి శంకర్ విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు వినయ్ కుమార్, జే.బస్వయ్య, ఎపిపిసి చైర్మన్ హంసమ్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలకు తక్షణ పరిష్కారమే భూ భారతి చట్టం

### వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** రైతుల భూ సమస్యలను తక్షణ పరిష్కారమే భూ భారతి చట్టమని, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా, జహిరాబాద్ పట్టణ కేంద్రంలో రాయికోడ్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు వేర్వేరుగా ఆర్డీఓ రామ్‌రెడ్డి, తహసీల్దార్, ధశరథం సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. జూన్ 2 నుంచి ప్రతి గ్రామానికి తహసీల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదాబైనామాలకు ధరణిలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని వీటన్నింటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతిలో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని భూభారతిపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు.

మొఖమ్మీద ఉన్న వారి పేరును భూభారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనని భూభారతి ద్వారా తహసీల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. వ్యక్తికి ఆదార్ లాగా భూమికి భూదార్‌ను ప్రవేశపెట్టిందన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం వల్ల పేద ప్రజల కోసం అనేక సంక్షే పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని, వీటిన్నింటినీ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్, గిరిధర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, రాయికోడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్, రెవెన్యూ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.